విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 22, జూన్ 2025

కేజీ రోడ్డుపై రాకపోకలు బంద్

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు,పాములపాడు, కొత్తపల్లి, వెలుగోడు మండలాలలో తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. ఆత్మకూరు మండలంలోని సిద్దాపురం చెరువు నిండి అలుగుద్వారా కర్నూలు బిగుంటూరు రహదారిపై రెండు అడుగుల మేర నీరు ప్రవహిస్తుంది. దీంతో ఆ రహదారిపై రాకపోకలను అధికారులు పూర్తిగా నిలిపివేశారు. దీంతో కర్నూల్ నుండి ఆత్మకూరు మీదుగా శ్రీశైలం,విజయవాడ, గుంటూరు వెళ్లి వాహనాలను నంద్యాల గిద్దలూరు మీదుగా దారి మళ్ళించారు. విజయవాడ గుంటూరు నుండి వచ్చే వాహనాలను దోర్నాల వద్ద గిద్దలూరు మీదుగా నంద్యాల వైపు దారి మళ్లించినట్లు పోలీసులు తెలిపారు. నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నడంతో రాత్రి వేళలో ఎవరు రోడ్డు దాటే ప్రయత్నాలు చేయొద్దని పోలీసులు హెచ్చరించారు. బైర్లూటి నాగలూటీ చెంచుగూడెం లకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

ఘనంగా భగత్ సింగ్ 119వ జయంతి

విశాలాంధ్ర - బేతంచర్ల : దేశస్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉరికొయ్యలను ముద్దాడి చిరుప్రాయంలోనే తన ప్రాణాలు త్యాగం చేసిన సర్దార్ భగత్ సింగ్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ జయంతి కార్యక్రమంలో పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్. యన్నా పాల్గొనిపూల మాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు మధు, ప్రదీప్, ఖదీర్, ఎల్లకృష్ణ, రవి, బాలు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మేలు జాతి పశువులు

విశాలాంధ్ర - చాగలమర్రి : లింగ నిర్ధారిత వీర్యంతో చూడి కట్టించడం ద్వారా మేలు జాతి దూడలు పుట్టే అవకాశం ఉందని ఆళ్ళగడ్డ డివిజన్ పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రమణయ్య తెలిపారు. పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో ఏడీ వరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన చాగలమర్రి,ఉయ్యాలవాడ పశువైద్యుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంపద, పాల ఉత్పత్తి పెంపునకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గేదెలకు పెయ్యదూడలు మాత్రమే పుట్టేందుకు వీలుగా రూపొందించిన లింగ నిర్ధారిత వీర్యం రూ.150కే అందజేస్తున్నామన్నారు. దీంతో పాడి రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గాలికుంటూ టీకా కార్యక్రమం గురించి సిబ్బందికి పలు సూచనలు అందజేసారు. వర్షాలు ఎక్కువగా పడతుండటంతో పాడి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో చాగలమర్రి, ఉయ్యాలవాడ మండలాల పశువైద్యులు,సిబ్బంది, ఏహెచ్ఏలు,గోపాలమిత్రలు పాల్గొన్నారు.

నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి

విశాలాంధ్ర-అవుకు: సాంఘిక సంక్షేమ శాఖ నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అని నూతన నంద్యాల జిల్లా అధ్యక్షుడు బెల్లం వెంకటసుబ్బయ్య అన్నారు. నంద్యాల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బెల్లం వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడిగా నాగరాజు, ఉపాధ్యక్షురాలుగా సోమీబాయి, ప్రధాన కార్యదర్శిగా ప్రసాదు, కోశాధికారిగా బాబురావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పివి రమణారావు, జిల్లా గౌరవాధ్యక్షురాలు దిబ్బలమ్మ, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాయలసీమ కన్వీనర్ పి.ధర్మరాజు, కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ శ్రీరాములు, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ, కోశాధికారి వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

అనంతలో ఘనంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అనంత విద్యాసంస్థల అధినేత అనంతరామ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం అనంత జూనియర్, మరియు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను మెరుగ్గా ప్రదర్శిస్తూ ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని, విద్యలో కృషి, క్రమశిక్షణ, లక్ష్య సాధన పై దృష్టి పెట్టాలని సూచించారు. బాగా చదివి ఇటు తల్లిదండ్రులకు అటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కళాశాల చైర్ పర్సన్ అనంత విజయలక్ష్మి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులలో ప్రతిభను గుర్తించి మంచి ఫలితాలు రాబట్టడంలో కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్సరం ఇంటర్ కాలేజీ టాపర్లు డిగ్రీ కాలేజీ టాపర్లకు నిర్వహించిన ఆటలపోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : తుపాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల సాయిబాబానగర్‌లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, పాణ్యం మండలం రైతు సంఘం కన్వీనర్ కృష్ణ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం తుఫాన్‌గా మారి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ఖరీఫ్ సీజన్లో వేసిన పంట పొలాలు దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా మెట్ట పొలాలలో వేసిన మొక్కజొన్న, సోయా, మిరప, మినుము, జొన్న, వేరుశనగ పంటలు వర్షాల వలన దెబ్బతింటున్నాయని, కనుక వ్యవసాయాధికారులు రైతుల భూములను పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటివరకు సేద్యాలకు, విత్తనాలకు, ఎరువులకు సుమారు ఎకరానికి 15,000 వేల పెట్టుబడి పెట్టారని, తుపాను వల్ల వేసిన పంటలు అధిక నీరు పొలాలలో ఉండడం వల్ల మొక్కలు చనిపోతున్నాయని,తుఫాను అనంతరం పంటలు వేసుకోవడానికి రైతుకు అదనంగా ఖర్చు భారం పడుతుందన్నారు. కనుక ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ అధికారులతో పరిశీలన చేసి పంటలు నష్టపోయిన రైతులందరికీ బ్యాంకులలో రుణాలు ఇప్పించి పంటలు (విత్తనములు) వేసుకొనుటకు పంట సాయం కింద రూ.20 వేలు, అదేవిధంగా కౌలు రైతులకు అదనంగా రూ.30 వేలు ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

ప్రయాణం సాగేదెలా..!

అడుగడుగునా మోకాల్లోతు గుంతలు

కనుమరుగవుతున్న తారురోడ్డు ఆనవాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: కోవెలకుంట్ల తాడపత్రి ప్రధాన రహదారిలో మండలంలోని తిమ్మనాయునిపేట మెట్ట నుండి ఎస్.చెన్నంపల్లి గ్రామాల మధ్య తారు రోడ్డు ఆనవాలు కనుమరుగవుతున్నాయి. అడుగడుగునా మోకాల్లోతు గుంతలు దర్శనమిస్తుండడంతో వాహనదారులకు నరకం కనపడుతున్నది. కొన్ని సంవత్సరాలుగా రహదారి అభివృద్ధిని పట్టించుకోకపోవడంతో రెండు గ్రామాల మధ్య దాదాపు 5 కిలోమీటర్ల మేర తారురోడ్డు కనుమరుగై గ్రావెల్ రోడ్డుగా దర్శనమిస్తున్నది. అప్పుడప్పుడు గుంతలకు ప్యాచిలు వేసిన అవి మున్నాల ముచ్చటగా ఉండే ఆ తర్వాత యధాపకారం గుంతలు దర్శనమిస్తున్నాయి.రహదారిపై ప్రతిరోజూ కోవెలకుంట్ల నుండి తాడపత్రి కి ఆర్టీసీ బస్సులు తిరగడంతోపాటు ప్రైవేటు వాహనాల రద్దీ కూడా విపరీతంగా ఉంటుంది. తాడపత్రి వైపు నుంచి వాహనాలు ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల జమ్మలమడుగు,నంద్యాల తదితర పట్టణాలకు రహదారిపై వెళ్తే కొన్ని కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దీంతో ప్రైవేటు వాహనదారులంతా తమ ప్రయాణం కోసం రహదారిపైనే రాకపోకలు సాగిస్తుంటారు.అంతేకాక ఈ గ్రామాల మధ్యలోనే పవర్ గ్రిడ్ స్టేషన్ కూడా ఏర్పాటు కావడంతో వాహనాల రద్దీ మరింతగా పెరిగింది. రెండు గ్రామాల మధ్య రహదారి గుంతల మయం కావడంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. మరికొందరు రహదారి భయంతో కిలోమీటర్ల దూరం పెరిగిన కొలిమిగుండ్ల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో మాత్రమే ఈ రహదారిపై ప్రయాణం సాగిస్తున్నారు. తిమ్మనాయునిపేట నుండి చెన్నంపల్లి మీదుగా అంకిరెడ్డిపల్లి వరకు సుమారు 14 కిలోమీటర్లు ఇప్పుడున్న ఒకే వరుస రహదారిని రెండు వరుసల రహదారిగా నిర్మించేలా ప్రభుత్వం నిర్ణయించిన కాలయాపన జరుగుతున్నది. ఈ కారణంగానే సంబంధిత అధికారులు రహదారి వైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు వరుసల రహదారిని నిర్మించేంతవరకైనా గుంతల మయంగా మారిన రోడ్డుకు ప్యాచిలైన వేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

కాత్యాయని అలంకారంలో భ్రమరాంబ దేవి

విశాలాంధ్ర -శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో దసరా మహోత్సవాల్లో భాగంగా ఆరో రోజైనా శనివారం నాడు శ్రీ భ్రమరాంబ దేవి కాత్యాయంగా అలంకారంలో శివపార్వతులు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. దసరా మహోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు అనంతరం సాయంకాలం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక పూలతో నూతన వస్త్రాలతో అలంకరింప చేయించి అలంకరణ పూజలను అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా శనివారం నాడు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పుష్ప పల్లకిలో వేచింపజేయించి శ్రీశైలం పురవీధుల్లో పుష్ప పల్లకి మహోత్స వాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ పుష్ప పల్లకిని పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి స్వామివార్ల గ్రామోత్సవం అర్ధరాత్రి వరకు పుష్ప పల్లకిపై ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.శ్రీనివాస రావు దంపతులు ఆలయ అర్చక వేద పండితులు అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పుష్ప పల్లకిని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని స్వామి అమ్మవార్ల పుష్ప పల్లకి గ్రామోత్సవాన్ని తిలకించి ఆధ్యాత్మిక భావనకు లోనైనారు ఈ పుష్ప పల్లకి మహోత్సవం ఎంతో వైభవంగా ముందుకు సాగింది.

మాజీ సైనికులకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : రైల్వేస్ డీజీపీ ఆదేశాల మేరకు రైల్వేస్ ప్రొటెక్షన్ ఫోర్స్ రైజింగ్ డే సందర్భంగా కర్నూలు రైల్వేస్ ఇన్స్పెక్టర్ వి.రమణ ,ఏఎస్ఐ డీకే ప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు పట్టణానికి చెందిన మాజీ సైనికుల సంఘం సభ్యులు ఆర్.మల్లికార్జున్ సింగ్, వై.శివలను ఘనంగా సన్మానించారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన మాజీ సైనికులు మల్లికార్జున్ సింగ్ కార్గిల్ యుద్ధంలో పాల్గొని చేసిన సేవలకు గాను మరియు శివ సేన మెడల్ ద్వారా దేశానికి చేసిన సేవలకు గాను వీరు ఇరువురికి రైల్వేస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించే రైసింగ్ డే సందర్భంగా వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : జీఎస్టీ తగ్గింపుపై పాతకందుకూరు సచివాలయం వద్ద ఎంపీడీవో నూర్జహాన్ , ఏపీఎం గోపాల్, పాతకందుకూరు పంచాయతీ సెక్రటరీ ఏసుదాసు ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నూర్జహాన్ , వెలుగు ఏపిఎం గోపాల్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాలకి జీఎస్టీ వల్ల ఏ ఏ వస్తువులు ఎంత జీఎస్టీ తగ్గించటం అయినది.. దాని వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకి వివరించారు.. 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జీఎస్టీ 2.0ని ఆవిష్కరించడంతో భారతదేశ జీఎస్టీ పాలన ఒక మైలురాయి పరివర్తనకు గురవుతోంది , తదుపరి తరం సంస్కరణలు పన్ను శ్లాబ్‌ల వ్యక్తిగత ఆరోగ్య జీవిత బీమాపై జీఎస్టీ మినహాయింపు ఇవ్వబడింది.

అన్నపూర్ణ దేవిగా అమ్మవారు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా నవరాత్రులలో భాగంగా 6వ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని రకరకాల పుష్ప మాలలతో అద్భుతంగా అలంకరించారు. అన్నపూర్ణా దేవి అంటే ఆహారాన్ని ప్రసాదించే దేవత. ఈ దేవి శివుని భార్య అయిన పార్వతీ దేవి యొక్క అవతారం. అన్నపూర్ణా దేవి తన భక్తుల ఆకలిని తీర్చి, వారికి సంపూర్ణ పోషణను, సమృద్ధిని ప్రసాదిస్తుందని, తద్వారా లోకంలో క్షామం లేకుండా చేస్తుందని నమ్మకం. ఆరవ రోజు పూజా కార్యక్రమాలను పూజారులు రామడుగు కౌశి విశ్వనాథ శర్మ, శేష ఫణి శర్మ, వారణాసి గోపిశర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. ఆరవ రోజు రోజు పూజా దాతులుగా లింగం రాధాకృష్ణమూర్తి, వెంకట రంగనాయకులు, శ్రీనివాసులు, రమేష్ బాబు, మరియు లింగం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ వేడుకలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, కార్యదర్శి పాలూరు సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చెంచు గూడాన్ని ఆదుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర - మహానంది : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మహానంది మండలం అబ్బిపురం, చెంచు గుడెం జలమయం అయింది. కూటమి ప్రభుత్వం గిరిజన గుడాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు సీపీఐ మండల సహాయ కార్యదర్శులు శ్రీనివాసులు తుపాకుల వెంకటేశ్వర్లు గ్రామ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య డిమాండ్ చేశారు.

వరద బాధితులను ఆదుకున్న ఎంపీపీ యశస్విని : అబ్బిపురంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల గృహాలలోకి నీరు చేరింది. కనీసం వంట చేసుకోవడానికి కూడా అవకాశం లేకపోవడంతో గిరిజనులు పస్తులు ఉండడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ యశస్విని రెడ్డి కాలనీని సందర్శించి వారికి అన్నదానం నిర్వహించారు. గిరిజనులతో పాటు తను స్వయంగా వారి వద్ద మధ్యాహ్నం భోజనం చేశారు. వీరి వెంట రాంభూపాల్ రెడ్డి, ఉల్లి మధు, దస్తగిరి, ఎంపిటిసి హరినాథ్ రెడ్డి, అబ్బి పురం గ్రామ సర్పంచ్‌శ్రీలక్ష్మి, నాయకులు శరభారెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఒక వరం

విశాలాంధ్ర - బనగానపల్లె: ఉపాధ్యాయ వృత్తి ఒక వరమని పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణం మంగళవారం పేటకి చెందిన సిద్దన గట్టు హెచ్ రెడ్డి మెగా డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ మేరకు శనివారం నాడు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో సన్మానించడం జరిగింది. బిసి రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు వృత్తి ఎంతో ముఖ్యమైనది బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. టిఎన్ఆర్ రెడ్డి, బిసి బాల తిమ్మారెడ్డి (చిచ్చా) తదితరులు పాల్గొన్నారు.

నాగలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: దసరా ఉత్సవాల్లో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శనివారం శుక్రవారంఅమ్మవారికి రుద్రాభిషేకము కల్ప పూజ, పసుపుతో కుంకుమార్చన పూజ కార్యక్రమాలు జరపగా సాయంత్రం అమ్మవారు నాగలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, ఇస్కాల ప్రసాద్ సతీమణి హేమలత, పోడమాల విష్ణు సాయి, సతీమణి తేజస్విని ప్రవీణ్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ కర్నాటి అభిలాష్ సంఘ సభ్యులు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

రెవిన్యూ ఉద్యోగుల క్రీడా సామాగ్రికై రూ.లక్ష 50వేలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీలలో జరగనున్న 7వ రాష్ట్ర రెవెన్యూ క్రీడా సాంస్కృతికోత్సవాలలో పాల్గొనబోయే జిల్లా రెవెన్యూ ఉద్యోగుల కోసం జిల్లా కలెక్టర్ రూ.లక్ష 50వేల చెక్కును ఏపిఆర్ఎస్ఏ నంద్యాల జిల్లా కార్యవర్గానికి అందజేశారు. రెవెన్యూ సిబ్బంది క్రీడలకు అవసరమైన మెటీరియల్, స్పోర్ట్స్ కిట్స్ కొనుగోలు, ఇతర ఏర్పాట్ల కోసం ఈ ఆర్థిక సహాయం అందజేయడం పట్ల రెవెన్యూ కుటుంబ సభ్యులందరూ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుభాకర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు, ముఖ్యంగా ఆసక్తి కలిగిన సిబ్బంది తమ వివరాలను నమోదు చేసుకుని ఈ క్రీడల్లో పాల్గొనడానికి సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కామేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి రామచంద్రరావు, రాష్ట్ర కార్యదర్శి శూలం విజయశేఖర్, సహాధ్యక్షులు పత్తి సత్య శ్రీనివాసులు, కోశాధికారి నాగరాజు, కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శి రామసంజీవరావు, గౌరవ సలహాదారు రవీంద్ర ప్రసాద్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్దూ ఉపాధ్యాయలకు కర్నూల్లోనే శిక్షణా తరగతులు నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :మెగా డిఎస్సిలో ఎంపికైన ఉర్దూ ఉపాధ్యాయలకు కర్నూలులోనే శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి.అబ్దుల్ అజీజ్, జిల్లా అధ్యక్షురాలు షమీమ్ బాను, కార్యదర్శి అంజద్ షరీఫ్‌లు పేర్కొన్నారు. మెగా డిఎస్సి ద్వారా కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాలో 92మంది అభ్యర్థులు ఎస్జిటి ఉర్దూ విభాగంలో ఎంపికయ్యారు. అనంతపురం జిల్లాలో 17మంది ఉర్దూ ఎస్జిటి అభ్యర్థులు మాత్రమే ఎంపికయ్యారు. కర్నూలు జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించటకు వసతి లేదనే సాకుతో ఎంపికైన 92మంది ఉర్దూ ఉపాధ్యాయులకు 3అక్టోబర్ నుండి 10అక్టోబర్ వరకు అనంతపురంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించటకు చర్యలు తీసుకోవడం అభ్యంతరకరమన్నారు. కర్నూల్ లోని ప్రేమగిరి ట్రైనింగ్ సెంటర్, మిలిటరీకాలనీ, నందికొట్కూరు రోడ్డులో 105 మందికి వసతి ఉందని,కర్నూలులోనే శిక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు.

ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం టేక్కే మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. గోదాముల వద్ద వేసిన సీళ్లను కలెక్టర్ సమక్షంలో పరిశీలించి ఈవీఎంల భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదో ఆమె సమీక్షించారు.అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల గోదాముల వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డిటి మనోహర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు సయ్యద్ రియాజ్ బాషా, సాయిరాం రెడ్డి, శివరామిరెడ్డి, నరసింహులు, కసెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్లో గేటు వసూలుకు వేలంపాట

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణంలో కూరగాయల మార్కెట్‌కు సంబంధించి గేటు వసూలు వేలంపాట మున్సిపల్ కమిషనర్ శేషన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ శేషన్న ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. కూరగాయల మార్కెట్ వ్యాపారులు, మార్కెట్ అధ్యక్షులు అర్షద్, ఉల్లిగడ్డల జాకీర్ మధ్య పోటాపోటీగా వేలంపాటలో పాల్గొన్నారు. చివరకు అర్షద్ రూ.23 లక్షల 70వేలకు వేలం పాటను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి గేటు వసూలు వేలం పాట వాయిదా పడుతూ వస్తుండడంతో ఈరోజు ఇద్దరు వ్యక్తులే దాఖలు చేయడంతో వేలంపాట నిర్వహించడం జరిగిందని, మునిసిపాలిటీకి ఆదాయం రావాలని సంకల్పంతో ఈరోజు అర్షద్, జాకీర్‌లు పోటీలో పాల్గొనడం జరిగిందని అర్షద్ వేలాన్ని అధిక మొత్తానికి పాడి వేలం దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరులు తెచ్చే వేలంపాటలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మొదకొండ, రెవెన్యూ అధికారి వెంకట రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-అవుకు: ఎరువులు, పురుగుల మందుల దుకాణా యజమానులు అధిక ధరలకు వికరిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి లైసెన్సులను రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారిని కలిమున్నిసా అన్నారు. శనివారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులను నిర్ణీత ధరలకు విక్రయించాలి అని అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత షాపును సీజ్ చేస్తామని అన్నారు. 6ఏ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎరువులు, పురుగుల మందులు కొన్న ప్రతి రైతుకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని అన్నారు. రైతులు కూడా కోన్న ఎరువులకు దుకాణ యజమానిని అడిగే తప్పక బిల్లు తీసుకోవాలని అన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలో వెలసిన శ్రీమత్కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిని శనివారం ఆళ్ళగడ్డ మాజి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి దర్శించుకున్నారు. శరన్నవరాత్ర మహోత్సవాన్ని పురస్కరించుకొని కార్యనిర్వాహక వర్గం ఆహ్వానం మేరకు ఆయన చాగలమర్రికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, ఆలయ ధర్మకర్త లక్ష్మణ బాబు, సభ్యులు నాగేంద్ర కుమార్, ఆదవేణి రవి, ఐడియా బాబు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతర అమ్మవారుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, లోక కళ్యాణార్థం చేపట్టిన ప్రత్యేక హోమ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రుడు,వైసీపీ మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు బచ్చు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

భారీ వర్షాల బీభత్సం
పంటలు ముంపు

గాజులదిన్నె ప్రాజెక్టు గేట్లు ఎత్తిన దృశ్యం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : గత రెండు రోజుల నుండి జిల్లాలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. పంటలు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాలకు నీరు చేయడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం జిల్లాలో 26 మండలాల్లో అత్యధికంగా 1611.8 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. ముఖ్యంగా దేవనకొండ మండలంలో అత్యధికంగా 142.2 మిల్లీమీటర్లు, ఆలూరులో అత్యల్పంగా 25.6 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. జిల్లాలో సాధారణ వర్షపాతం 62.0 నమోదైంది. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయంది. ఉల్లి, పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నది ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే వర్షం కారణంగా ఉల్లి చేలోనే కుళ్ళి పోయె పరిస్థితి ఏర్పడింది. వర్షాల కారణంగా పత్తిపంట పూర్తిగా దెబ్బతిన్నది. హొళగుంద మండలంలో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాల్లో పాత మిద్దెలు కూలిపోతున్నాయి. ఆదోని పట్టణంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులను తలపించే విధంగా నీరు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు ఉన్నారు. దేవనకొండ మండలంలో కురిసిన వర్షం కారణంగా పంటలు జయమయ్యాయి. చేలో నీల్లు నిడవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నది. జిల్లాలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. వాతావరణ శాఖ మరో రెండురోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని తెలియచేస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

హొళగుంద : మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కురిసింది. మండలంలో 46.4 మిల్లీమీటర్ వర్షం కురిసిందని తాసిల్దార్ నిజాముద్దీన్ శనివారం తెలిపారు. భారీ వర్షానికి గర్జివంక, హెబ్బటం గ్రామం ముందురు ఉన్న చెల్లె వంక, పెద్దవంక వరద నీటితో పొంగి ప్రవహించడంతో ఆదోని, హొలాగుంద కురాకపోకలు పూర్తిగా స్తంభించిపో యాయి. లింగంపల్లిలో కురువమనేష్, విరుపాక్షి రెడ్డి ఇల్లు వర్షానికి పాక్షికంగాకూ లాయి. లోతట్టు ప్రాంతాలు నీటిలో మునగడంతో పంటలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోతున్నామని మాజీ మండల సింగల్ విండో అధ్యక్షుడు ఎం.మల్లికార్జున వాపోయారు. నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

గోనెగండ్ల: మండలంలో భారీగా వర్షపాతం నమోదు అయింది. దాదాపు వర్షపాతం 83.6మీలిమీటర్ల వర్షపాతం నమోదు అయింది. మండలంలో వేసిన పంటలు పత్తి, వేరుశనగ, కంది, మిరప,ఉల్లి, తదితర పంట పొలాల్లో నీళ్లు ఆగిపోయాయి. అలాగే వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల పంటలు వర్షపు నీళ్లు ఆగిపోవడంతో పంటచెట్లు కుళ్లిపోతున్నాయి. కావునా గంజిహల్లి గ్రామంలో వరదనీరు ఎక్కువ అయి స్కూల్ లోకి నీళ్లు పోయాయి.అలాగే గంజిహల్లి గ్రామంలో వరదనీరు ప్రవాహం ఎక్కువ కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గంజిహల్లి గ్రామంలో వంకాకు భారీ ప్రవాహం వచ్చింది. ఆదోని,బెండకల్లు,ఆరెకల్లు,తదితర ప్రాంతాల నుంచి భారీగా వర్షం నీరు వచ్చింది. దింతో గాజుల దిన్నె ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు 20వేల కుస్కెలు వచ్చి చేరడంతో దాదాపు గాజుల దిన్నె నిటి నిలువ 376.95మిలిమీటర్ వచ్చి చేరింది. మద్దికేర,తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి,దేవనకొండ, తదితర ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు రావడంతో జీడిపి ఆధికారులు 4,5, గేట్లు ఎత్తి హంద్రిలోకి 15వేల కుస్కెల నీటిని విడుదల చేసిన్నట్లు జిడిపి ఆధికారులు తెలిపారు.అనంతరం గాజుల దిన్నె ప్రాజెక్టు గేట్లు తెరచడంతో పిల్లిగుండ్ల నెరుడుప్పుల ఎర్రబాడు ఓంటెడుదిన్నె బి.సెంటర్,బండకట్టు, తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.గోనెగండ్ల మండలంలో భారీ వర్షాలు కారణంగా చాలా పంటలు దెబ్బతిన్నాయి. గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

ఆదోనిలో కుండపోత వర్షం
లోతట్టు ప్రాంతాలు జలమయం

- 126.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు
- భారీగా పారుతున్న ఆదోని రామజల చెరువు

విశాలాంధ్ర - ఆదోని : శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కర్నూలు జిల్లా, ఆదోని పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. 2009లో కురిసిన భారీ వర్షాల తర్వాత ఆ స్థాయిలో భారీ వర్షాలతో ఎన్నడు లేని విధంగా ఆదోని రామజల చెరువు భారీగా వరద నీరు పొంగిపొర్లడం చెరువు సమీప కాలనీలో ఇళ్లలో నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలోని ఫరీద్ సాహెబ్ మొహల్లా, కూని మొహల్లా, కౌడల్పెట్, బోయగిరి, శివ శంకర్ నగర్, రాయనగర్, మెహతార్ మసీద్, బుడేకల్, నారాయణ గుంత తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలో చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. భారీ వర్షాలతో డివిజన్ పరిధిలో పొలాల్లో భారీ నీరు చేరడంతో చేతికొచ్చిన పంటలు, కాపు కాసిన పత్తి పంటలు, వేరుశెనగ, మిర్చి, రైతన్నల ఆవేదన అంతా ఇంత కాదు. ఉల్లికి, టమోటా దిగుబడులకు ధరలు రాక వ్యవసాయం చేయాలంటేనే రోజురోజుకి ధైర్యం కోల్పోతున్న రైతన్నలకు వర్షం రూపంలో నష్టాల పిడుగు పడిందని చెప్పవచ్చు. ఆదోనిలో భారీ వర్షాలు వస్తే లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ఉండేందుకు పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలు చేస్తే తప్ప పరిష్కారం కాదని సిపిఐ నాయకులు అజయ్ బాబు, లక్ష్మి రెడ్డి, వీరేష్, సుదర్శన్, కల్లుబావి రాజు, విజయ్ డిమాండ్ చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్ కృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఆదోని పట్టణ అభివృద్ధి కోరుకునే మేధావులు ఏకతాటిపై కొచ్చి ఆదోనిలో మాస్టర్ ప్లాన్ అమలు చేసి ట్రాఫిక్‌తో పాటు వరదలను కూడా నియంత్రించవచ్చు..

నీట మునిగిన పంట పొలాలు

హొళగుంద మండలంలో కురిసిన భారీ వర్షానికి పోతప్ప వంక శనివారం వరద నీటితో ప్రవహించిం ది. వంకనీరు పంట పొలాలలో ప్రవహించి ఆపార నష్టం కలిగిం చిందని రైతులు నమాలో సిద్ధప్ప, కురిముకప్ప, నజీర్, గోపాల్ తెలిపారు. నమాలి సిద్ధప్పకు 8 ఎకరాల పొలంలో 7 ఎకరాల పొలంలో పత్తి, జొన్న ఇతర పంటలు వేశారు. అయితే వర్షపు నీరు పంట పొలాలు పూర్తిగా చేరడంతో పంటలు కుళ్ళిపోయాయని రైతు వాపోయారు. పెట్టుబడి కోసం రైతులు సుమారు రూ.లక్షల్లో అప్పు చేశామని రైతన్నలు తెలిపారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా వర్షం రోజు కూర్చుందని తేమ ఎక్కువై పత్తి పంట రాలిపోతుందని మళ్లీ వంక నీరు ఉధృతంగా పొలంలో చేరడంతో దిక్కు తోచకుండా పోయిందని రైతులు ఆందోళన చెందారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితమే జీతాల పెంపు : మునెప్ప

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే శానిటేషన్ కార్మికులకు ప్రభుత్వం 18,600 జీతాలు మంజూరు చేయడం జరిగిందని ఏపీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రదానకార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. శనివారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం యూనియన్ కార్యదర్శి ఎస్.నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో మెడికల్ కాలేజీలలో డిస్పెన్సరీలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే శానిటేషన్, సెక్యూరిటీ, పేస్ట్ కంట్రోల్ కార్మికులకు రూ.18,600 జీతం పెరిగిందన్నారు.శానిటేషన్ కార్మికులకు 2025 అగ్రిమెంట్ ప్రకారం కనీస వేతనాలు రూ.18,600 అమలు చేయాలని, పిఎఫ్, పిఎస్ఐ సౌకర్యం కల్పించాలని, వారాంతపు సెలవులు ఆర్జిత సెలవులు జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలని, విధుల్లో ఉన్న కార్మికులందరినీ యధాతరంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని, కాంట్రాక్టర్లను కోరడం జరిగిందన్నారు. గత కాంట్రాక్టర్ నుండి కార్మికులకు రావలసినటువంటి బకాయి జీతాలు పిఎఫ్ డబ్బులు చెల్లించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు.కార్మికులకు పనిముట్లతో పాటు 2జతల యూనిఫామ్‌లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ముఖ్య కార్యకర్తలు శ్రీరాములు ,చిన్న ప్రభాకర్ ,జయమ్మ ,ప్రియాంక ,వంశీ ,హుస్సేన్ ,అమ్మ ,మంగమ్మ ,మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేటి యువత భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

రక్తదానం, అవయవదానం చాలా గొప్పది... వక్తలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : దేశస్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉరికొయ్యలను ముద్దాడి చిరుప్రాయంలోనే తన ప్రాణాలు త్యాగం చేసిన సర్థార్ భగత్ సింగ్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు పిలుపు నిచ్చారు. శనివారం సర్థార్ భగత్‌సింగ్ 118వ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సీఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బీసన్న అధ్యక్షతన రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, కిమ్స్ వైద్యశాల సీఈఓ సునిల్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం, నా దేశంకు స్వాతంత్ర్యం కావాలని, మాదేశంను మేమే పాలించుకుంటాని చిరుప్రాయంలోనే తిరుగుబాటు చేసిన యువకిశోర్ సర్థార్ భగత్ సింగ్ అని కొనియాడారు. రక్తదానం, అవయవదానం చాగా గొప్పదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుందన్నారు. అవయవదానం చేయడం వలన మనం ప్రాణాలు పోయిన మరి ఒకరి జీవితాల్లో వెలుగు చూపించిన వారమవుతామని ముఖ్యంగా కళ్ళు, గుండె, కిడ్నిల లాంటివి దానం చేయడం ఎంతో అవసరమన్నారు. అనంతరం యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ మేనేజర్ ఆనంద్, డాక్టర్ కిరణ్‌కుమార్, సిబ్బంది, ఏపీమహిళా సమాఖ్య జిల్లా కార్య దర్శి శ్రావణి, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్, డిప్యూటి కార్యదర్శి రామాంజి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు సీ మహేష్, డి.శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు రాజీవ్, జిల్లా సమితి సభ్యులు పెద్దయ్య, అంజిత్, రాజు, నగర అధ్యక్షులు నాగరాజు, క్రిష్ణ, చంటి , శ్రీకాంత్, శరత్, ధనలక్ష్మి, దప్పు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటకదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవం థీమ్ స్థిరమైన పర్యాటకం, పరివర్తన అని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ టూరిజంను అభివృద్ధి చేసుకుందాం అని సూచించారు. జిల్లాలో రూ. 14 కోట్లతో 5 టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారన్నారు. ఈ సందర్భంగా 45వ ప్రపంచ పర్యాటక దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి , కళారత్న పత్తి ఓబులయ్య , జిల్లా టూరిజం, డివిజనల్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు ప్రసంగించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర-పత్తికొండ: అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో అరకొర కురిసిన వర్షాలకు రైతులు పత్తి, ఉల్లి, టమోటా, వేరుశనగ, సజ్జ, కంది పంటలతో పాటు వివిధ రకాల పంటలను విస్తారంగా సాగు చేశారన్నారు. గత రెండు నెలలుగా కురుస్తున్న అకాల అధిక వర్షాలకు రైతులు పండించిన పంటలన్నీ తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు అధిక వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివిధ రకాల పంటలపై రైతులు పెట్టిన పెట్టుబడులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా, పంట నష్టాన్ని అంచనా వేసి ఉల్లి, టమోటా, పత్తి పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు,ఇతర పంటలకు ఎకరాకు రూ.30వేల ప్రకారం పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు. కారుమంచి, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న, మండల సహాయ కార్యదర్శి జోహారాపురం కాశీ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 16న కర్నూలులో ప్రధాని మోడీ రోడ్‌షో

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌లతో కలసి రోడ్‌షోలో పాల్గొనన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ రోడ్‌షో నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మోదీ పర్యటన వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటన రానున్నట్లు తెలుస్తుంది.

మాజీ ముఖ్యమంత్రికి ఘననివాళి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు జిల్లాలకు మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి కొనియాడారు. శనివారం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి జయంతి సందర్భంగా నగరంలోని కిసాన్‌ఘాట్‌లోని కోట్ల సమాధి వద్ద ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోట్ల జిల్లాకు చేసిన సేవలను ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ నాగేశ్వరరావు యాదవ్, సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మీరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ ఆకేపోగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కర్నూలు పార్లమెంట్ సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మెన్‌గా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... కర్నూలు జిల్లా ఆస్పరికి చెందిన పి.కేశవరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద అందిన ఆర్థిక సహాయాన్ని ఆయన తన కార్యాలయంలో అందజేశారు. కేశవరెడ్డి ఆరోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అనంతరం వైద్య ఖర్చుల సహాయం కోసం ఎంపీ నాగరాజును సంప్రదించి సీఎం రీలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోగా రూ.3,09,470 మంజూరు అయ్యాయి.. కాగా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేందుకు సహకారం అందించిన ఎంపీ కి లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందన్నారు.

అట్టహాసంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని రేషన్ దుకాణల పరిధిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు అట్టహాసంగా ప్రారంభించారు. టీడీపీ నాయకులు వీఆర్వోలు,డీలర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు అందజేశారు.శనివారం ముందుగా పట్టణంలోని స్థానిక 3వ వార్డ్ డీలర్ మాధవస్వామి రేషన్ దుకాణం వద్ద కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గాజులదిన్నె ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కేయి మల్లికార్జున గౌడ్,కోడుమూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎల్లప్పనాయుడు,పట్టణ టిడిపి అధ్యక్షుడు గంగాధర్ నాయుడులు వార్డు పరిధిలోని ఇంటింటికి వెళ్లి కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అలాగే 13వ వార్డు డీలర్ కృష్ణ రేషన్ దుకాణం వద్ద మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు మహేష్ నాయుడు, టిడిపి నాయకులు గోపాల్ నాయుడు, గోరంట్ల సర్పంచ్ సద్దల బాలకృష్ణ, భాస్కర్ తదితరులు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ మరింత పారదర్శకంగా, సులభతరం కానుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఎల్లప్ప పరమేష్,టీడీపీ నాయకులు బీరువాల లక్ష్మన్న,బలరాం, ఇంతియాజ్, మునిస్వామి, కరెంటు శీను,రేషన్ డీలర్లు శివరాముడు, తదితరులు పాల్గొన్నారు.

రిచ్ ధాగా ఫ్యాషన్ షో రూమ్ ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూల్ నగరంలో బిర్లా కాంపౌండ్ రిచ్ దాగా ఫ్యాషన్ షో రూమ్ సంస్థను స్థానిక ఇన్చార్జి లక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన మెయిన్స్ వేర్, కిడ్స్ వేర్, ఉమెన్స్ వేర్ దుస్తులు సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రారంభం రోజు 50శాతం డిస్కౌంట్తో ప్రత్యేక ఆఫర్ కింద దుస్తుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంస్థ మార్కెట్ అనుగుణంగా అందరూ మించే డిజైన్లతో దుస్తులు పంపిణీ చేస్తామని లక్ష్మి తెలిపారు.

పత్తి పంట సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన పత్తి పంట సంరక్షణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుచరిత రైతులకు సూచించారు. శనివారం పెద్దకడబూరులో ఆమె విలేకరులతో మాట్లాడుతూ పత్తి పొలంలో నిల్వ ఉన్న నీరు బయటకు వెళ్ళదానికి కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నత్రజని ఎరువులను విచక్షణ రహితంగా వాడరాదన్నారు. కాయదశలో వర్షాలు ఎక్కువైతే కాయలు కుళ్ళిపోవడం కాయతొలుచు పురుగుల రంధ్రాల ద్వారా శిలీంద్రాలు ప్రవేశించి, కాయలు నలుపు రంగు మచ్చలు ఏర్పడుతుందని తెలిపారు. లోపల ఉన్న విత్తనాలు ప్రత్తికి వ్యాపించి, కాయలు పూర్తిగా అభివృద్ధి చెందకుండానే పగిలి విచ్చుకొని ప్రత్తి నాణ్యత దెబ్బతింటుందన్నారు. కాయకుళ్లు తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 25 గ్రాములు మరియు స్ట్రెప్టోమైసిన్ ను ఒక గ్రాము 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మొక్కలకు కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను యూరియాతో కలిపి వేర్ల దగ్గర పిచికారి చేయాలన్నారు. సాలిసిలిక్ యాసిడ్‌ను స్ప్రేచేసి పోషకాలను మొక్కలకు అందించాలని రైతులకు సూచించారు.

భారీ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మొదలుకొని ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పలు పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయని రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు హనుమంత రెడ్డి పేర్కొన్నారు. శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పాండవగల్లు గ్రామంలో పత్తి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ మిర్చి,ఉల్లి, వేరుశనగ,ఆముదాలు, టమోటా తదితర పంటలు పూర్తిగా పాడైపోయాయని తెలిపారు. గిట్టుబాటు ధరలు లేక ఇప్పటికే కష్టాల్లో ఉన్న రైతులు ఇప్పుడు ప్రకృతి కాటుతో విలవిల్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు అహ్మద్ భాష, ఉసేని, తాయన్న, ఈరన్న, మంగలి శివరాములు, రామాంజనేయులు, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

వరి రైతులను ఆదుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని చెట్లపల్లి వగరుర్ పరమాణుదొడ్డి.. తాండ సింగరాజుపల్లి మాధవరం వంటి గ్రామాలలో మూడు రోజుల కురిసిన వర్షాలకు వరి రైతులు పూర్తిగా నష్టపోయారని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి.విజయ భాస్కర్ యాదవ్ స్థానిక తాసిల్దార్ రమాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరాకు రూ.20వేల నుండి 35వేల వరకు వరి రైతులు నష్టపోయారని 500 ఎకరాలు వరకు పంట నష్టం జరిగిందని నష్టపోయిన రైతులకు జిల్లా కలెక్టర్ వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లక్ష్మణ్ణాయకు గబ్బిరేలు హనుమంతు తాయన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - నందవరం : నందవరం మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు, అధికారుల సమక్షంలో స్మార్ట్ కార్డును అందజేశారు. శనివారం నందవరంలో తహసీల్దార్ కె.శ్రీనివాసులు సమక్షంలో స్మార్ట్ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాధవ రావు దేశాయ్, మాజీ జడ్పి వైస్ చైర్మన్ పుష్పవతి, టిడిపి మండల అధ్యక్షులు ఖాసీం వలిలు పాల్గొన్నారు.. కనకవిడులో స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన డబ్బా ఈరన్న, బోయ హనుమంతు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారుని సన్మానించిన కాశీం వలి :అనంతరం బాడ్మింటన్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారిణి ఈతమాను జ్యోతిని టిడిపి అధ్యక్షులు కాసీం వలి ఘనంగా సన్మానించారు. జ్యోతికి టిడిపి పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటామని, క్రీడల్లో మంచి అభివృద్ధి సాధించి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

దేవనకొండను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - దేవనకొండ: అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు వై.కండప్ప, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో రైతులతో కలిసి దేవనకొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్‌కు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు హరిశ్చంద్ర, కృష్ణ, వీరంజి, రవి, అనుమప్ప, వీరస్వామి, కోమేష్,భాస్కర్,మాబాష,రషీద్,రంగడు, శ్రీనివాసులు, కోదండ,రంగస్వామి, రఫీ,దుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లతో వినూత్న నిరసన

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలోని బీసీ కాలనీలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న తెలిపారు. శనివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బీసీ కాలనీ మహిళలు ఇళ్ల ముందు చేరిన వర్షపు నీటిలో వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జయరాముడు అధ్యక్షతన లక్ష్మన్న మాట్లాడుతూ, సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రజలు బయటకు రాకపోవడమే కాక, డెంగీ, మలేరియా, విశాజ్వరాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గతంలో అనేక సార్లు ఈ సమస్యను మండల, గ్రామ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి రామచంద్ర, సీపీఐ గ్రామ సహాయ కార్యదర్శులు నగేష్, హేమంత్, పులికొండ, గ్రామ ప్రజలు బంగారి, నాగరాజు, సుంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ, సోమశేఖర్,లింగమూర్తి,నాయకులు కృష్ణ, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అర్హులైన వీధి విక్రయదారులకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : లోక కళ్యాణ మేళా ద్వారా అర్హులైన వీధి విక్రయదారులందరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్తలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో న్యూ కౌన్సిల్ హాల్ నందు శనివారంనిర్వహించిన లోక కళ్యాణ మేళను కమీషనర్ పి. విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలపై వివిధ శాఖలతో సమన్వయము చేసుకొని అర్హులందరికీ పథకాలను అందిస్తామన్నారు. అర్హులైన లబ్దిదరులందరూ ఋణముల కొరకు ఆన్లైన్ చేసుకోవాలని, రుణాలు సక్రమంగా చెల్లించిన వారికీ మొదటి విడత ఇచ్చే ఋణము రూ.10వేల నుంచి రూ.15 వేలు,రెండవ విడత ఇచ్చే ఋణము రూ.20వేల/- నుంచి రూ.25వేలకు పెంచడం జరిగిందన్నారు. మెప్మా పిడి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ వీధి వ్యాపారస్థులందరూ డిజిటల్ ఆర్థిక లావాదేవీలపై అవగాహనా పెంపొందించుకొని క్యాష్ బ్యాక్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పిఎం స్వానిది ద్వారా తీసుకునే రుణాలు తక్కువ వడ్డీకే లభిస్తాయని, సకాలంలో చెల్లిస్తే 7% వడ్డీ రాయితీ కూడా వస్తుందన్నారు. కొత్తగా వెయ్యి మంది వీధి వ్యాపారస్తులను నమోదు చేసుకోవడం జరిగిందని, కొత్త నిబంధనల మేరకు బ్యాంకుల ద్వారా రూ.15వేల ఋణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో లైన్ డిపార్టుమెంటు అధికారులు, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మా సిబ్బంది, వీధి వ్యాపారిస్తులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా చౌక దుకాణల్లో సరుకులను సులభతరంగా తీసుకోవచ్చని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని గ్రామ సచివాలయంలో రేషన్ కార్డుదారులకు ఆయన స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం అందులో భాగంగా స్మార్ట్ కార్డులను అందజేస్తుందన్నారు... ఇప్పటి వరకు వేలి ముద్రలు పడక రేషన్ సరుకులు తీసుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారని, ఇప్పుడు వేలి ముద్రలు పడకపోయిన స్మార్ట్ కార్డును స్కాన్ చేసి సరుకులు తీసుకోవచ్చన్నారు.. ఏటీఏం కార్డు తరహాలో ఉండే ఈ స్మార్ట్ కార్డులో కార్డు దారుడి ఫోటోతో పాటు కుటుంబ సభ్యులు , ప్రభుత్వ గుర్తింపు ముద్ర మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు...ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణ యాదవ్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : గత నాలుగైదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సి బెళగల్ చెరువులోకి వరద నీరు భారీగా చేరుకొంటుంది. ఎడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువు ఎగువన పలు వంకల ద్వారా నీరు పొంగి పొర్లడంతో దిగువన ఉన్న సి.బెళగల్ చెరువులోకి చేరి పూర్తిగా నిండి జలకళను సంతరించుకొంది. చెరువు కదు గొమ్ముఎక్కి పారుతుండటంతో ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో వచ్చి పారుతున్న నీటిని చూసి ఆనందం వ్యక్తం కూడా చేస్తున్నారు. జిల్లాలోనే పెద్ద చెరువుగా పేరున్న సి బెళగల్ చెరువు నిండితే ఇటు రైతులకు అటు చేపల పట్టే చాలా కుటుంబాల వారికి ఉపయోగకరంగా ఉంటుంది. సుమారు మూడు నాలుగు గ్రామాల మధ్యలో చెరువు ఉండి దాదాపు 1800ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండడంతో ఈ చెరువును రిజర్వాయర్ చేస్తే దాదాపు 20 గ్రామాలకు తాగు మరియు సాగు నీటి కొరత లేకుండా మండలం మొత్తం సస్య శ్యామలంగా ఉంటుందని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. దసరా పండుగ సందర్భంగా బనగానపల్లె పట్టణం కూరగాయల మార్కెట్ నందు ఎస్ కె ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేవి శరన్నవరాత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కూరగాయల శేఖర్ ఆహ్వానం మేరకు బిసి రాజారెడ్డి శరన్నవరాత్ర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఎస్కేఆర్ బ్రదర్స్ కూరగాయల మార్కెట్ నందు దుర్గామాతను కొలువుంచి ఘనంగా శరన్నవరాత్ర ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. దుర్గమాత ఆశీస్సులతో నియోజవర్గంలోని ప్రజలు రైతులు వ్యాపారస్తులు, కార్మికులు ఉద్యోగస్తులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అన్నారు.

బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో..

విశాలాంధ్ర-అవుకు: అవుకు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవా లలో భాగంగా ఆరవ రోజు శనివారం వాసవి మాత శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న వాసవి మాతకు పూజ ఉభయదారులుగా మవులూరు సుబ్బరాజు ధర్మపత్ని అమరావతి లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న వాసవి మాతను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరము తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తాలేపల్లి నాగేంద్ర, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి, తల్లం సుబ్బ నాగభూషణం, మల్లెల సూర్యనారాయణ, మల్లెల ఆంజనేయులు, బొగ్గరపు రామాంజనేయులు గూడూరు సుదర్శన్ బొగ్గరపు పద్మనాభం, మల్లెల సునీల్ కుమార్, జీవి సుబ్రహ్మణ్యం, మేడం సతీష్, మేడ రవిశంకర్, మారం రమణ, మల్లెల బాబి,తాలేపల్లి రాజేష్, పెండేకంటి సంతోష్ కుమార్, రావూరి రామయ్య, తల్లం సురేంద్ర, సన్నిధి శివ, రావూరి ప్రసాద్, సన్నిధి శ్రీనివాసులు, మల్లెల సతీష్ బాబు, తాలేపల్లి జనార్ధన్, వంకధార సతీష్ ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

లలితా దేవి అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కాళికామాత అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు ఆలయ కమిటీ చైర్మన్ దురుగడ్డ రవీంద్ర చారి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆరవ రోజు శనివారం శ్రీ లలితాదేవి అలంకారంలో కాళికామాత దర్శనమిచ్చారు. అర్చకులు చంద్రశేఖర ఆచార్యులు, లోకేశ్వరాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఉభయదారులచే శ్రీ చక్ర పూజ నిర్వహించారు. ఉదయం ఉభయదారులుగా ప్రముఖ శిల్పి ఇడమకంటి శంకరాచార్యులు, లక్ష్మీ గాయత్రి దంపతులు, సాయంత్రం వడ్ల కృష్ణమాచార్యులు వీరభద్రమ్మ దంపతులు పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

మెగా డీఎస్సీ అభ్యర్థులను అభినందించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీలో విజయం సాధించి అభ్యర్థులకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల, గోస్పాడు మండలం, జిల్లెల్ల గ్రామానికి చెందిన మొహమ్మద్ ఇక్బాల్ షేక్ ఎస్ఏ సోషల్ స్టడీస్ (ఉర్దూ), షేక్ ఉమ్మే సల్మా ఎస్.జిటి (తెలుగు),ఖాజా హుస్సేన్ ముల్లా ఎస్ఏ (ఎల్) హిందీ,సయ్యద్ ఉమ్మే సల్మా ఎస్.జిటి (ఉర్దూ)లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అమరావతి సచివాలయ ప్రాంగణంలో జరిగిన సభలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ నియామక పత్రాలు ఇచ్చి అభినందించారు.

భీమేశ్వర బుట్ట భోజనం హెూటల్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం పద్మావతినగర్ లో రమేష్ క్యాటరింగ్ ఆధ్వర్యంలో భీమేశ్వర్ బుట్ట భోజనం, ప్యూర్ వెజిటేరియన్, టిఫిన్, కాఫీ, హెూటల్ ను బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూనంద్యాల ఒకటవ పట్టణ బిజెపి అధ్యక్షులు రమేష్ పట్టణంలోని ప్రజలకు, భోజన ప్రియులకు ఆనందాన్ని కలిగించేలా పద్మావతినగర్ లో భీమేశ్వర బుట్ట భోజనం ప్యూర్ వెజిటేరియన్ హెూటల్ ఏర్పాటు చేయడం శుభపరిణామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలు, ప్రముఖ ఆర్యవైశ్యులు భవనాసి నాగ మహేష్, గెలివి రామకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: కుల అహంకారం వల్ల ఎదుర్కొన్న తిరస్కారాలు, అవమానాలకు గుర్రం జాషువా కృంగిపోకుండా, వాటిని సవాలుగా తీసుకొన్న నేపథ్యంలో,ఆ పర్యవసానంగా హృదయంలో పెల్లుబికిన కవిత్వమే గబ్బిలం కావ్యం అని అరసం జిల్లా అధ్యక్షుడు కలం ప్రహ్లాద్ అన్నారు. శనివారం పురపాలక ఉన్నత పాఠశాలలో అభ్యుదయ రచయితల సంఘం మరియు ఎస్టియు ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి కలం ప్రహ్లాద్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కలం ప్రహ్లాదు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో గుర్రం జాషువా చెరగని స్థానం సంపాదించుకున్నాడన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ,అసమానతలు లేని సమ సమాజం కోసం పాటుపడడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు ఆవుల బసప్ప,ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి.సుంకన్న మాట్లాడారు... కార్యక్రమంలో అరసం జిల్లా ఉపాధ్యక్షుడు కేసి మల్లికార్జున, సభ్యులు సత్యన్న, నాగన్న,ఎస్టీయూ పట్టణ అధ్యక్షులు రవి, అరసం జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్ బాబు,కొమ్ము ప్రసాద్, దాసరి వెంకటేష్,ఎస్టియు మండల అధ్యక్షుడు సుధాకర్లు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డ్ పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-హెూళగుంద: మండలంలోని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర సరుకులు అంది లబ్దిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామని ఆర్ఎస్డిటి ముకుందరావు శనివారం విలేకరులకు తెలిపారు. మండలంలో 16974 మంది లబ్దిదారులకు స్మార్ట్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. స్మార్ట్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ కార్డులను ప్రతి చౌక డిపో డీలర్లు, వీఆర్వోల ద్వారా పంపిణీ చేస్తామని లబ్దిదారులు అందుబాటులో ఉండి పొందాలని కోరారు. స్మార్ట్ కార్డ్ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులకు స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వం సరఫరా చేసే నిత్యవసర సరుకులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అందిస్తామని స్పష్టం చేశారు.

ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-హెూళగుంద: ఆదోని డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధ్యక్షుడు మల్లికార్జున అన్నారు. స్థానిక నేతాజీ పాఠశాలలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆదోని డివిజన్ ప్రైవేట్ పాఠశాల అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నుకున్నందుకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకుకృతజ్ఞతలు తెలిపారు. డివిజన్లోని ఆదోని, ఆలూరు, చిప్పగిరి,కౌతాళం, పెద్ద కడుబుర్, మంత్రాలయం, పెద్ద హరివాణం, హెబ్బటం,ప్రైవేట్ పాఠశాలల యజమానులు సమావేశమై ఆదోని ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు, సెక్రటరీ,ట్రెజరర్, ఈసీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని విద్యాభివృద్ధికి తన వంతు కష్టపడతానని పేర్కొన్నారు

పోతప్పవంకపై బ్రిడ్జిని ఎత్తుగా నిర్మించండి

విశాలాంధ్ర-హెూళగుంద: గజ్జెహల్లి సమీపంలో ప్రవహించే పూతప్ప వంకపై బ్రిడ్జ్ను నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేశారు. భారీ వర్షానికి వంకలో వరద నీరు భారీ స్థాయిలో ప్రవహిస్తుందని దీనివల్ల పట్టణ ప్రాంతాలకు వెళ్లలేక పోతున్నామని అన్నారు. సాయిబాబా కాలనీ ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయని వంకలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తే చుట్టూ తిరిగి వందవాగాలి మీదుగా ఆదోని, హెూళగుందాలకు వెళుతున్నామని పేర్కొన్నారు. గతంలో జడ్పిటిసి సభ్యుడుగా ఉన్న గజ్జిహల్లి తిమ్మారెడ్డి బ్రిడ్జిలు నిర్మించారని అన్నారు. వరద నీరు అధికంగా ప్రవహిస్తే ఆలయంలో, ఊరు చివర ఉన్న కాలనీలో నీరు ప్రవహించి నష్టం కలిగిస్తాయని అన్నారు. వరద నీరు ప్రవహించడం వల్ల పంట పొలాలకు వెళ్లలేక పోతున్నామని రైతులు స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వంక పై బ్రిడ్జిలు ఎత్తుగా నిర్మించి రాకపోకలకు అనుకూలం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ గోదాంలు లేక రైతుల అవస్తులు

విశాలాంధ్ర-హెూళగుంద: ప్రభుత్వ గోదాంలు లేక రైతులు తీవ్రవాస్తులు పడుతున్నారు. మండలంలో ఎల్.ఎల్.సి దిగువ కాలువ, వేదావతి నది, బోరు బావుల ద్వారా రైతులు పంటలను పండిస్తున్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక గోదాములో పంటలను నిల్వ ఉంచుకోవడానికి ప్రభుత్వ గోదాములు లేక రైతులు నానా అష్ట కష్టాలు పడుతున్నారు. వరి, జొన్న, మిరప తదితర పంటలను నిల్వ ఉంచుకోవడానికి ఆదోని, గుంతకల్, సిరుగుప్ప, బళ్ళారి, కారటగితదితర పట్టణ ప్రాంతాలకు రైతులు తరలి వెళ్లి పంటలను నిల్వ ఉంచుకుంటున్నారు. ప్రైవేట్ గోదాం యజమానులు చెప్పిన ప్రకారంగా రైతులు నడుచుకొని అధిక ధరలు తరలించి ఏసి గోదాములో పంటలను నిల్వ నిల్వ ఉంచుతున్నారు. ప్రభుత్వ గోదాములు అందుబాటులో ఉంటే ఎలాంటి అధిక ధరలను రైతులు చెల్లించాల్సిన అవసరం లేదని రైతు సంఘం నాయకులు తెలిపారు. గోదాము సదుపాయాలు లేక పంటలను ఆరుబయటే వేసుకుంటున్నామని వర్షం వస్తే పంటలు నాని ఆర్థిక ఇబ్బందులు కలుగుతున్నాయని రైతులు అన్నారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని ప్రభుత్వ గోదాంలు నిర్మించాలని రైతులు డిమాండ్ చేశారు.

స్మార్ట్ కార్డులతో మెరుగైన సేవలు

విశాలాంధ్ర- చిప్పగిరి: స్మార్ట్ కార్డులతో రేషన్ కార్డు లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని మండల ఇన్చార్జి తాసిల్దారు ఇజాజ్ అహ్మద్ అన్నారు. శనివారం అనిత తాసిల్దార్ కార్యాలయము నందు రెవెన్యూ కార్యకర్తలకు, సచివాలయ ఉద్యోగులకు, చౌక దుకాణం డీలర్లకు స్మార్ట్ రేషన్ కార్డుల ఉపయోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని బియ్యం రేషన్ కార్డు స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు మైరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆయా గ్రామాలలోని సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అందజేయాలన్నారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ వీరేష్ ,రెవెన్యూ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిగా డాక్టర్ పి.ఉమ

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిగా బదిలీపై వచ్చిన డాక్టర్ ఉమా శనివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనతరం డాక్టర్ పి.ఉమ మాట్లాడుతూ కర్నూలు కార్యాలయ సిబ్బందితో సమావేశము ఏర్పాటు చేసి ఆదరూ టీం వర్క్గా పనిచేసి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 100శాతం నిర్వహించి కర్నూలు జిల్లాను ప్రథమ స్థానం నందు ఉంచాలని పిలుపునిచ్చారు.

ముగిసిన షూటింగ్ బాల్ పోటీలు

బాలుర విజేతగా పలనాడు, బాలికల విజేతగా నెల్లూరు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : పట్టణంలోని ఆదర్శ విద్యా మందిర్ క్రీడ పట్టణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలు శనివారంతో ముగిశాయి. గెలుపొందిన జట్లకు ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు బహుమతులు అందజేసిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని, చదువుతోపాటు క్రీడలలో కూడా రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. బాలుర విభాగంలో ప్రథమ విజేతగా పల్నాడు, ద్వితీయ విజేతగా కృష్ణ , తృతీయ స్థానంలో నెల్లూరు జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో మొదటి విజేతగా నెల్లూరు ద్వితీయ స్థానంలో అన్నమయ్య తృతీయ స్థానంలో కృష్ణా జిల్లాలు బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు రెండు రోజులపాటు వసతి కల్పించిన ఆదర్శ విద్యాసంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలో ముగింపు కార్యక్రమంలో పోటీల అసోసియేషన్ సభ్యులు నాగరాజ్, ప్రభాకర్ , గణేష్ , శ్రీనివాసులు , కిరణ్ కుమార్ , సుభాన్ భాష , మధుసూదన్ వివిధ జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు.

న్యాయ హక్కులపై అనాధలకు అవగాహన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పెద్దపాడు బాలసదన్ బాలల సంరక్షణ వసతి గృహంలో న్యాయ హక్కులపై అనాధలకు అవగాహన కల్పించారు. లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ సభ్యులు మరియు జిల్లా చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు బాల సదన్ బాలల సంరక్షణ వసతి గృహాన్ని విజిట్ చేశారు.అక్కడ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పెద్దపాడు బాలసదన్ బాలల సంరక్షణ వసతి గృహ ఇన్చార్జి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాల మల్లేశ్వరుడి కంకణాదారణం

విశాలాంధ్ర-హెూళగుంద: నేరనికి దేవరగట్టు మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం సందర్భంగా శనివారం నేరనికి, నేరనికి తాండ, కొత్తపేట, దేవరగట్టు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కంకణా ధారణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మాల మల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి బీరప్ప డోలుతో ఊరేగిస్తూ దేవరగట్టు కు చేరుకున్నారు. ఆశ్వయుజ శుద్ధ పంచమి గణపతి పూజ, స్వాములవారికి కంకణా ధారణం, నిశ్చితార్థ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం ముందు పురోహితులు, అర్చకులు వేదమంత్రోచ్చారణలు చదువుతూ ధ్వజారోహణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అక్టోబర్ రెండో తేదీన మాల మల్లేశ్వర స్వామికి మాంగాల్య ధారణ,కళ్యాణోత్సవం జరుగుతుంది. కంకణ ధారణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిఐ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ దిలీప్ కుమార్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అర్చకులు భక్తులకు పసుపు బండారార్చన చేసి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

కోట్ల విజయభాస్కర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు నగర పంచాయతీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి 24వ వర్ధంతి వేడుకలను టిడిపి నేతలు, కోట్ల వర్గీయులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం కర్నూలు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చరణ్ కుమార్ మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్ రెడ్డి దేశ రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు పొంది ప్రజల మన్నన పొందాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అయ్యవారు నాయుడు, నారాయణ, చెట్టు కింది సురేష్, మాజీ వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు సంఘాల మధు, రేవుల గోవిందు, నాగరాజు, సోమన్న, విజయ్, లింగన్న టీడీపీ నేతలు, కోట్ల వర్గీయులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో మెరుగైన సేవలు

విశాలాంధ్ర - ఆస్పరి : లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని తాసిల్దార్ రామేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని చౌకధరల దుకాణం డీలర్లకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం, చక్కెర, నిత్యావసర సరుకులు మరింత పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందని తెలిపారు. రేషన్ సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రజలకు మరింత సౌకర్యం కల్పించడం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 65 ఏళ్లు నిండిన లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయడంతో పాటు స్మార్ట్ కార్డులను అందించాలని డీలర్లకు సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి రెవెన్యూ అధికారులు స్మార్ట్ కార్డుల పంపిణీని సవ్యంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భీమేష్, ఆర్ఐ రంగస్వామి, వీఆర్వోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు సామాన్య ప్రజలకు వరం

విశాలాంధ్ర-గూడూరు: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో సామాన్య ప్రజలకు ప్రయోజనం చేపడుతుందని టిడిపి మండల కన్వీనర్ జె సురేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ ఆదాయం కార్యక్రమంలో భాగంగా పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని కే నాగలాపురంలో జె సురేష్ టీడీపీ నేతలతో కలిసి వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల సామాన్య ప్రజలకు వరంలా మారుతుందని అన్నారు. పేదలకు ఆదాయం లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందుకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోడుమూరు నియోజకవర్గంలో డిసిసి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో అభివృద్ధి వేగవంతవుతుందని అన్నారు. కార్యక్రమంలో పెంచికలపాడు, కె నాగలాపురం, బూడిదపాడు టిడిపి నేతలు నాగేష్, గిడ్డయ్య, ఎంపిటిసి మద్దిలేటి, శ్రీనివాసులు, రాముడు, నాగ సుంకన్న, తిప్పన్న, ఈరన్న, వెంకటేష్, అలిపిర, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో మెరుగైన సేవలు

విశాలాంధ్ర-గోనెగండ్ల: లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందనిగ్రామ సర్పంచ్ పూజారి హైమవతి, వార్డు సభ్యులు అక్బర్ వలి, బూత్ కన్వీనర్ కొత్తింటి పక్రుర్ ద్దీన్, డీలర్ సిద్ధప్ప,లు తెలిపారు. శనివారం స్థానిక ఉప్పరివీధి లో చౌకధరల దుకాణం డీలర్లకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూజారి హైమవతి మాట్లాడుతూ, రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం, చక్కెర, నిత్యావసర సరుకులు మరింత పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందని తెలిపారు. రేషన్ సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రజలకు మరింత సౌకర్యం కల్పించడం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 65 ఏళ్లు నిండిన లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయడంతో పాటు స్మార్ట్ కార్డులను అందించాలని డీలర్లకు సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు,కలసి పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని, ఆదోని డిఎల్ పీఓ. తిమ్మక్క, ఈవోపీఆర్డి అనంతసేనా, సర్పంచ్ పూజారి హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, అన్నారు.గత రెండు రోజుల క్రితం డెంగ్యూ వైరస్తో నరహరి(2)బాలుడు తీవ్ర విష జర్వంతో కొలులేక మృతి చెందాడు. దినీ దృష్టి లో పెట్టుకొని గ్రామ ప్రజలు ఇంటి పరిసరాల్లో శుభ్రత పాటించాలని,సూచించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ పరిసరాల శుభ్రత లో భాగంగా దోమల నివారణ పొగమందును చేయించారు. ఎస్సీ కాలనీలో డెంగ్యూ బారినపడి రెండు ఏళ్ల బాలుడు మృతి చెందిన వారి నివాస పరిసర ప్రాంతాల చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించి, మురికి నీటి నిల్వలు ఉండకుండా, చర్యలు చేపట్టారు. కాచి చల్లార్చిన నీళ్లను త్రాగాలని, తెలుపుతూ ఏదైనా సమస్యలు ఉంటే ఆశా కార్యకర్తకు , ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు.

కాత్యాయని అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారు శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా 6వ రోజు కాత్యాయని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆలియా ఈవో శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, పీవీ నాగార్జున రెడ్డి , ఆలయ పండితులు పర్యవేక్షించారు.